# పదిరూపాయిల నోటు

సాయంత్రం నాలుగున్నర.

ఆరోజు శనివారం. ముస్తాబు పూర్తి చేసుకుని, బజారుకు వెళ్ళటానికి తయారై దేన్నో వెదుకుతున్నాడు రామారావు. ఆ వస్తు వేమిటో ఎంతసేపటికీ కనబడలేదు. పెట్టెలో, డ్రాయర్లో, చివరికి శ్రీమతి ఎంబ్రాయిడరీ పెట్టెల్లో కూడా వెదికాడు. కనబడితేగా?

"వైదేహీ!" అని కేక వేశాడు.

వైదేహి వచ్చింది. అప్పటికీ ఎక్కడెక్కడో వెదుకుతున్న రామారావును "ఏమండీ పిలిచారు?" అని అడిగింది.

"ఏం లేదు. నిన్న డ్రాయర్లో......"

"పది రూపాయిల నోటు పెట్టారు. అవునా?" వెక్కిరిస్తున్నట్లుగా అంది వైదేహి.

"అదీ సంగతి...... నాకు తెలుసు, నువ్వు తీసి జాగ్రత్తచేసి వుంటావని!..... అందుకనే ఆ త్రిమూర్తులు కరుణించి, ఈ మతిమరుపు గాడికి, ఇలాంటి జ్ఞాపకశక్తిగల భార్య దయచేశాడు......"

"ఆ! జాగర్త చెయ్యకేం చేస్తానులెండి...చేశాను గాబట్టే పదిలపోయింది. లేకపోతేనా...?"

"ఆ - లేకపోతే?—" వైదేహి చెప్పబోయే సమాధానం ఏమిటో తనకు తెలిసినట్టుగా ప్రశ్నించాడు రామారావు.

"లేకపోతేనా...పట పగ్గా లుండేవా అయ్యగారి ఆగ్రహానికి? ఇలు పీకి పందిరి పెట్టి వుందురు." ఈ మాటల్లో కాస్తంత హాస్యమూ, కోపమూ మిళాయించింది వైదేహి.

రామారావుకు నవ్వొచ్చింది. "అబ్బో!...అప్పటికి నేనో పెద్ద దూర్వాసు న్నాయినట్టూ, నువ్వు నా కోపాన్నంతా సహించి క్షమించే భూదేవి వయినట్టూ! అంతే నాకి......సరే, దానికేంగాని కాస్త ఆ నోటు తెచ్చి నా మొహాన పారేసివా, నీ బారినుండి తప్పించుకుని అలా బజార్లోపోయి పడతాను" అన్నాడు.

"పారెయ్యక, మీ నోటును తినెయ్యాలనుకోవటం లేదులెండి," అంటూ గదిలోకి వెళ్ళింది వైదేహి.

అప్పటికీ రామారావుకు భయంగానే వుంది. ఆ నోటు ఒకపట్టాన, సక్రమమయిన రీతిలో తన చేతిలోకి వస్తుందా అని! ఆ నోటు తెచ్చినా ఈవిడగారేం హిరణ్యాక్షవరాలు కోరబోతుందో—

వైదేహి నోటు తీసుకొచ్చి రామారావు చేతిలో పెట్టింది. అప్పటిదాకా అతడిమనసు ఒకదారికి రాలేదు. నోటు వేళ్ళసందుల్లో వుంచుకుని మడతపెడుతూ, ఆమె బుగ్గమీద చిటికె వేశాడు.

"కొంపతీసి కోపం రాలేదు కద!" అన్నాడు నవ్వుతూ.

"ఇంకేం...నోటు చేతిలో పడిందిగా! ఇహ వెళ్ళండి."

"అబ్బే! ఎంత మాట!...సరే, అంతగా నువ్వు వెళ్ళమంటున్నప్పుడు వెళ్ళకేం చేస్తానులేగాని, ఒక్కసారి నోరు విప్పి, ఒక్క చల్లనైన చిరునవ్వు నామీద విసిరేద్దూ..."

## పఱతుల రామచంద్రయ్య

"ఎందుకూ? నూరు చిరునవ్వుల విలువ ఆ నోటు చేతిలో పడిందిగా! ఇంకా నా చిరునవ్వే కావాలిసొచ్చిందీ?" ఈ ఆఖరు మాటలు బాగా సాగదీసింది వైదేహి. మాటలు సాగదీసి తంగున వదలడం వైదేహికి అలవాటూ, అభ్యాసమూ.

రామారావు మళ్ళీ నవ్వాడు..."అబ్బబ్బబ్బా! పొరబాట్నయినా నీ నోట్లోంచి ఒక్క చల్లని మాట ఇవతలికి రాదుకదా, ఏ లగ్నంలో పుట్టావో గాని!...ఇంటరు చదివేటప్పుడు ఓ అమ్మాయి వుండేదిలే మా కాలేజీలో—"

"మహాప్రభో! మీకో నమస్కారం... ఆ అమ్మాయిలకథలు పనిగట్టుకు నాకేం వివరించనక్కరలేదు గానీ, నోటు జేబులో వేసుకున్నారు, ఇక దయచెయ్యండి." వైదేహికి ఏడుపొచ్చినంతపనయింది.

"అయ్యో దేవుడా! నోటినిండుగా ఒక్క అమ్మాయిసంగతయినా చెప్పనియ్యవు గదా!...ఛఛ! ఆడవాళ్ళకి ఎంత అసూయ! ...మరయితే నేను వెళ్ళిరానా?"

"నే నేం వెళ్ళిరావద్దన లేదు......నోటు కూడా జేబులో పడింది."

"నీ దృష్టి తగిలి ఆ నోటు కాస్తా కాలిపోతుంటుంది. పోనీ ఏమన్నా కావలిసుంటే చెప్పరాదూ, ఈ డొంక తిరుగుడు దేనికి?"

రామారావు చాలికొరుచుకున్నాడు.

"మహా తెచ్చేవాళ్ళకూడా చెల్లదు."

ఇహ నేం! ఈ పోద్ఘాతం ప్రారంభమయింది.

"ఏం కావాలి?" చాలా నీరసమైన గొంతుకతో అడిగాడు రామారావు. ఏదో ప్రళయం సంభవిస్తుందన్నట్లుగా ఆమె మొహంవేపు చూడసాగాడు.

"ఏం లేదు...ఒక్క డజను ఎంబ్రాయిడరీ చిలుపలు తెస్తే చాలు."

పడింది పిడుగు!

"డజనే!!!...డజను చాలవేమో!... నేను ఓ పాకెట్టు తేవాలనుకుంటేనూ..."


"పోనీ అలాగే తెండి."

"ఇదిగో అమ్మాయ్!......ఈ డజనూ గిజన్లూ మనదగ్గర కుదరవ్!...కావాలంటే నీ యిష్టమయిన రంగులో ఒకటో, ఆరో కొరుకో...అయినా అదేమిటోగాని, నీజడలో మల్లెపూలు బంగారంగానూ, ఏ వస్తువయినా ఒక్కడజనుకు తక్కువ కావాలనవుగదా నువ్వు!......నిజానికి నువ్వు ఏ మైసూరు మహారాజా యింట్లోనో వుండవలసినదానివి. గ్రహచారంచాలక నాలాంటి హైస్కూలు మాస్టరుకు దొరికావు గాని—"

ఈమాటలు పూర్తిచేసిన రామారావు కొంటెనవ్వు నవ్వటమూ, వైదేహి మొహం కోపంతో గులాబీలు పూయటమూ ఒకేసారి జరిగాయి.

"అయ్యో! అంత అదృష్టం దేనికిలెండి నా మొహానికి! మైసూరు మహారాజా యింట్లోవుంటే యోగమేవుంటే ఎంబ్రాయిడరీ నూలుకోసం మిమ్మల్ని దేవురించే అవసరమే వుండదుగా!...అసలు మీతో తెమ్మని


46000 కేసులకు పైగా బాగుచేయబడినవి



చెప్పటమే నా బుద్ధితక్కువ."
"నేనేం అసలు తేనవలేదు."
"ఎందుకూ?.... తెచ్చినంత పుణ్యం.... మీరు ఒకటితేవద్దు,అర్థాతేవద్దూ గాని, ఇహ దయచెయ్యండి."
"సరేనమ్మోయ్!... నేచెప్పాను,తరువాత నీయిష్టం. టాటా..." పెద్ద పెద్ద అంగలు వేసుకుంటూ వెళ్ళిపోయాడు రామారావు.

*   *   *

ఆవిధంగా బయలుదేరినవాడై, తరువాత అరగంట సేపటికి బిసెంటురోడ్డు మలుపు దగ్గరికివచ్చిన రామారావుకు హృదయంలో ఎవరో లలితసంగీతం పాడినట్లయింది. కారణ మేమిటంటే, హఠాత్తుగా అతనికి వైదేహి మీద బోలెడు జాలికలిగింది.

"నేనెంత కఠిన హృదయుడను!" అను కున్నాడు. అంత కాఠిన్యం వహించం డానికి తనకు ఏమాత్రమూ హక్కు లేదు. అయితే గియితే ఆమెతెమ్మన్నది డజను చిలపలు. అక్కడికీ తను సంతోషించవలసి వుంది, ఆవిడ ఏపిఫానుజారెటుచీరో తెమ్మని చెప్పినందుకు!...అలాంటిది, తను ఆ డజను చిలపలకుకూడా హంసపాదుపెట్టి, ఆవిడ లేతమనస్సుకు నొప్పికలిగించటంలో సబబు లేదు.

ఇలా బిసెంటురోడ్డు సెంటరులో నిల్చి స్వగతం చెప్పుకున్న రామారావు, వెంటనే వైదేహికి కావలసిన ఎంబ్రాయిడీ చిలపలు కొనడం తన ప్రాథమిక కర్తవ్యమని తీర్మా నించుకునిఒక్కసారి నలుదిక్కులా కలయ జూచి, 'ఫ్యాన్సీషాపు'లో ప్రవేశించాడు.
ఈతీరున ప్రవేశించి, షాపులో అతిథు లకుగాను అమర్చబడిన కుర్చీలలో ఒకదాని పై ఆసీనుడై, పొడుగా నిట్టూర్చి, జేబుగుడ్డతో ముఖం తుడుచుకున్నాడు. ఉన్నట్టుండి ఏదో జ్ఞాపకం వచ్చినటయి జేబు చూసు కున్నాడు. గుండె గతుక్కుమంది.
జేబులో నోటులేదు!
ఏమయింది?
ఏమో!

వైదేహి తనచేతిలో పెట్టినప్పుడు తను దాన్ని జాగ్రత్తగా మడచి జేబులో పెట్టు కున్నట్టు జ్ఞాపకం. మరి ఇంతలోనే ఏమై పోయింది?

ఎవడేనా లాగేశాడా?...ఛా! ఎవడి కున్నాయ్ అన్ని దమ్ములు! పైగా తను, ఇంటినుంచీ బయల్దేరినవాడు మరెక్కడికీ పోయి భేటీవెయ్యలేదే?

అఁ! జ్ఞాపకమొచ్చింది. వచ్చేటప్పుడు పార్కు దగ్గర శంకరంగాడు కనిపించాడు. కనబడ్డవాడు అరగంటదాకా నానా వాగుళ్లు వాగుతూ, వొదిలేదు కాదు...వాడేమైనా లాగేసివుండునా నోటును?......ఏమో! నమ్మేందుకు వీల్లేదు. వాడికిలాంటి వి అలవాట్లే! జేబులో పెన్నులూ అవీ దాచి పెట్టి ఏడిపించడం, వెతుక్కోలేక తలక్రిందులై వచ్చిందాకా ఇవ్వకపోవడం - ఇలాంటివి. అసలు - కాలేజీలో చదివేటప్పుడు తను పొరబాటున (?) చంద్రలేఖకురాసిన ప్రేమ లేఖను దాచిపెట్టి - చంద్రలేఖ ఆ జాబును తీసుకెళ్ళి ప్రిన్సిపాలుకు చూపెట్టిందని తనతో చెప్పి - తనకి మూడు రోజులపాటు అన్నం సహించకుండా చేసి ఏడిపించి ఎంత పనిచేశాడు కిరాతకుడు! ఎదటివాళ్ళ అఘోరింపు పట్టించుకోడు. ఎంతసేపూ వాడి తిక్కరాయి వేషాలే వాడివి......
ఇది కూడా వాడే చేసుండవచ్చు......'వచ్చు' ఏమిటి? నూటికి 99 పాళ్ళువాడే... వెళ్ళి అడగాలి. గట్టిగా అడిగి నాలుగు చీదరించుకుని ఇకముందిలాంటి యేబ్రాసి పనులు చెయ్యకుండా వీసెన్నర చివాట్లేసి రావాలి.

వెళ్ళడానికి లేచాడు. షాపు ఆయన "ఎక్కడికండీ" అనడిగాడు. అదేదీ విని పించుకోలేదు రామారావు...గబగబా షాపు లోంచి బయటపడి శంకరం ఇంటికి దారి తీశాడు.

ఇంట్లో నేవున్నాడు శంకరం. రామారావు నోటు సంగతి అడగ్గానే తనకేం తెలీ దన్నాడతడు. రామారావు చాలా గట్టిగా అడిగాడు. "ఎప్పుడూ నీవు ఇలాంటి అప్రాచ్యప్పనులే" అంటూ ఎగిరిపడ్డాడు. అప్పటికీ లాభంలేదు, "మర్యాదగా యిచ్చెయ్ పోతే ఇహ నీ ముఖంచూడను" అన్నాడు రామారావు విసిగిపోయి.



"ఇదిగో విరుందు"—ప్రతి శుక్రవారము రేడియో సిలోన్ 41.72 మీటర్ల మీద సాయంత్రం 6-30 నుండి 6-45 వరకు విని ఆనందించండి.

# ★ పదిరూపాయల నోటు ★

"ఎంత చెప్పినా వినిపించుకోవేరా? తమాషాకు మాత్రం నాకోసమయి మంటూ లేదూ? నోట్లు నే తియ్యలేదు" అన్నాడు శంకరం.

రామారావు కిప్పటికి నమ్మకం కుదిరింది. శంకరం సామాన్యంగా ఒట్టు పెట్టుకోడు. ఒట్టుమీద చాలా నమ్మకం అతనికి—

తిరిగి కాళ్ళీడ్చుకుంటూ బయల్దేరాడు రామారావు. నోటు శంకరం తియ్యలేదు. మరి ఎలా పోయినట్టు?...ఏ విధవో తనని ఏమార్చి లాగేసివుంటాడు. సందేహం లేదు.

అతడికి ఎటు పోవాలో తోచలేదు. కాసేపు అలా యిలా నిస్సారంగా తిరిగాడు. కాస్త సోడా తాగి తపన చల్లార్చుకుందా మనుకున్నా, జేబులో అర్ధణా లేదు.

పార్కుకు వెళ్ళాడు. ఏ కాంతంగా ఓ సిమెంటు బెంచీమీద కూచున్నాడు.

పదిరూపాయలనోటు పోయింది! తిరిగి ఒకటో తారీఖుదాకా తనకు తోడునీడగా వుంటుందనుకున్న నోటు—పోయింది! తన హృదయాన్ని ఎడారి పాలుచేసిపోయింది, కటకటా!...రామారావు లోని కవి బయటి కొచ్చాడు.

"ఛ! నువ్వొకడివి నీకు వేళాపాళా లేదు. నోటు పోయి నేచస్తుంటే—" అన్నాడు రామారావు; కవి తిరిగి లోపలికి వెళ్ళిపోయాడు.

సాయంత్ర మయింది. పొద్దుగూకింది. వెన్నెల వస్తోంది, బజారంతా లైట్లతో ధగ ధగ మంటోంది. ఇంకెంతసేపు పార్కులో యీ 'ఎడారి ఏడ్పు'! మెల్లిగా లేచి ఇంటికి బయలేరాడు. రామారావు.

నోటు ఏమైందని తప్పకుండా అడిగి తీరుతుంది వైదేహి. ఏంచెప్పటం? "ఉందిలే" అని చెప్పి వూరుకుంటే కష్టం!...ఇంకేం కథలు తయారౌతాయో! తన జేబు కాస్త బరువుగావుంటే ఆవిడకి నిద్రపట్టదు.

లేదని చెబితే?...ఏమైందని అడుగుతుంది పోయిందని చెప్పాడో, కథగందు కాని తెచ్చుకున్నట్టే! అంతకంటె తెలివి మాలిన పని యింకొకటి వుండదు. వైదేహి చెప్పే సాదుపులు భరించటం కష్టం...

"అవును మరి! పోగొట్టుకుని తృప్తిగా గాలి పీలుస్తారుగాని, నా మొహానికి కోడ జను ఎంబ్రాయిడరీ చిలపలు కావలసిన ఖర్మం" అంటూ మొదలు పెడుతుంది. హాలోస్మి!

అయితే ఏం చెప్పాలి?

ఇలా తగవ పడుతుండగా, రామారావు బుర్రలో ఒక దివ్యమైన ఆలోచన వచ్చి పడింది.

ఇల్లుచేరి ఈజీచైర్ లో కూలబడ్డాడు. వైదేహి పెరటిగోడ దగ్గర నిల్చుని పక్కింటి కాంతమ్మ గారితో మాట్లాడుతున్నట్టుంది. రామారావు తన ఆగమనాన్ని తెలియ జెయ్యటంకోసం రెండు దగ్గులు దగ్గేసరికి, మూతిముప్ఫయి వంకరలు పోనిస్తూ లోపలి కొచ్చింది.

రామారావు మాట్లాడకుండా వైదేహిని తలదగ్గర్నుంచీ కాళ్ళదాకా పరకాయించి చూశాడు. మజిమంత్రిలాగా దేబె మొహం పెట్టివున్న అతణ్ని వెంకిగా చూస్తూ లోపలికి వెళ్ళింది వైదేహి.

రామారావుకు కోపం వచ్చింది.

"ఛా ఛా! ఇంతగడుఘటం నాకుభార్యగా దొరికిందేమిటి? బరు బయటి వ్యవహారాల్లో విసిగిపోయి ఇంటికివస్తే—తీయగా మాట్లాడుతూ హాయిగొలిపే స్వాగతం ఇవ్వాలన్న బుది ఒక్కరోజైనా లేదుకదా దీనికి! ఈ నాడు మన దేశంలో బైరాగులూ, సన్యాసులవాళ్ళూ ఎక్కువై పోతున్నారంటే, వాళ్ళకు ఇలాంటి భార్య లుండటంవల్లనే అయివుంటుంది" అనుకున్నాడు.

వైదేహి మళ్ళీ వచ్చింది. రామారావుకు చెబుతున్నట్టు కాకుండా, గోడకేసి చూస్తూ "నీళ్ళు తోడిపెట్టివున్నయ్!" అంది.

రామారావు మారు మాట్లాడకుండా వెళ్ళి స్నానం చేసివచ్చాడు. ఈ సారి అతడు దక్షిణం వేపుతిరిగి "అన్నం వడ్డించొచ్చు" అన్నాడు.

రోజులాగా కాకుండా తన కొక్కడికే వడ్డించి వుండటం చూసి "నిరాహార దీక్ష పూనావా?" అన్నాడు రామారావు.

వైదేహి నవ్వలేదు. "నాకేమంత ఆకలిగా లేదు. తరవాత తింటాను," అంది.

అతడు మరేం మాట్లాడలేదు. భోంచేసి ఇవతలికొచ్చి మళ్ళీ ఈజీఛైర్లో చేరబడ్డాడు.

వైదేహి తను అన్నంతిని, వంటిల్లు సర్దుకుని, తమలపాకులు సిద్ధంచేసుకొచ్చేలోగా ఆ మెకు పదిరూపాయల నోటుగురించి ఏం చెప్పవలసిందీ, ఎలా చెప్పవలసిందీ ఒకసారి రిహార్సలు వేసుకున్నాడు రామారావు.

అతడనుకుంటున్నట్టుగానే, వైదేహి అడగనే అడిగింది, తాంబూలం వేసుకుంటున్నప్పుడు

"నోటులో ఎంత ఖర్చుపెట్టారు?"

రామారావు ప్రారంభించాడు.

"ఖర్చు పెటలేదు. ఒక నిండుప్రాణాన్ని ఒక అభాగ్య మానవ జీవితాన్ని కాపాడటం కోసం దాన్ని వినియోగించాను,"

పొల్లువచ్చే నవ్వును పెదవుల మధ్య ఆనకట్ట కట్టింది వైదేహి.

అతడు మండిపోయి "నవ్వుతావేం?" అన్నాడు.

"నవ్వకేం చేస్తాను మరి! మీ రేదో పెద్ద పెద్ద పదాలన్నీ ఉపయోగిస్తుంటేనూ... నోటు పోయే సరికి కవిత్వం వచ్చిందేమిటా అని నవ్వాను." అంది వైదేహి.

"ఛా! నోటు పోవడమేమిటి? ఇన్సల్ట్!— మా హైస్కూలు ప్యూను రామన్న భార్యకు చాలా జబ్బుగా వుందట. డాక్టరు దగ్గరకెడితే మందులు కొనుక్కొమ్మని చీటీ రాసిచ్చాడుట. చేతిలో పైసా లేదు పాపం! నా దగ్గర కొచ్చి గోల పెట్టాడు వైదేహీ! నిజంగా నా హృదయం కరిగి పోయిందనుకో!.... వెంటనే జేబులోంచి నోటుతీసి చేతికిచ్చేశాను...పాపం!...ఒక నిస్సహాయుడికి అవసరంలో ఆదుకోగలిగాను. మన అవసరాలంటే తరవాత చూసుకోవచ్చు. ముందు అలాంటి వాళ్ళకు సాయపడాలి గదా...ఏమంటావు?" అని వైదేహి కళ్ళలోకి చూశాడు.

"మనిషి...నిలువునా అబద్ధాలే."

"నోరుముయ్యి. నేను అబద్ధం చెప్పితే ఋజువు చూపించగలవా?"

"పందెం ఎంత?"

"పది రూపాయలు."

"సరే...ఇదిగో. మీరు పరధ్యానంలో బల్లమీద మరిచిపోయి వెళ్ళిన పది రూపాయల నోటు...చాలునా ఋజువు?" అంది వైదేహి, రవికలో దాచిపెట్టిన నోటు తీసి చూపిస్తూ.

రామారావు ఒక్క నిముషం పాటు కొయ్యబారి పోయాడు. కాని మరుక్షణం లోనే అగిరాముడి లాగా లేచాడు.

"చాల్చాలే. తెలివి తెల్లవారినట్టే వుంది, అసలు నాకు అవీ యివీ పురమాయిస్తూ. చెత్త వాగుడు వాగుతూ ఆ నోటు మరిచి పోయేటు చేసింది నువ్వు. అక్కడికి చాలక - మరిచిపోయి వెడుతున్న నన్ను వెనక్కి పిలిచి నోటు అందివ్వటం పోయి, దాన్ని దాచిపెట్టి! ఇంతవరకూ నన్ను నిప్పుల్లో వుంచి నా చేత అబద్ధం చెప్పిస్తావా? మళ్ళీ నవ్వటం దేనికి? ఘనకార్యం చేశావా!" అంటూ భగ్గుమన్నాడు.

వైదేహి తొణకలేదు.

"నేను మిమ్మల్ని నోటు మరిచి పొమ్మనలేదు, అబద్ధం చెప్పమని బలవంతం చెయ్యనూలేదు. ఉక్రోషం చూపటమే మీకు చాతనయింది కాని, నేనే ఆ నోటు దాచిపెట్టకపోయి, ఎలుకలకు సమర్పించి వుంటే సంతోషించే వాళ్ళా మీరు?... ఎలాగైతేనేం బాబూ! పందేన్ని బట్టి చూసుకున్నా, నోటు నాదే అవుతుంది. కాబట్టి మీరీ నోటు విషయం ఇక అత్తే మనసులో వుంచుకోవటం మంచిది కాదు." అంటూ గిరాలున తల త్రిప్పుకుని లోపలికి వెళ్ళిపోయింది వైదేహి.

రామారావు బుర్ర పూర్తిగా చెడి పోయింది. ★